

ఆర్‌టిసి కార్గోలో శ్రమదోపిడీ

- సకాలంలో జీతాలు ఇవ్వని వైనం -మానేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌ఆర్‌టిసి వస్తువుల రవాణా కార్గోలో పనిచేసే కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కార్గో వస్తువులు ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి రవాణా చేస్తూ సేవలు అందిస్తుండడం హర్షించదగ్గ విషయమే. అయితే కార్గోను ప్రైవేట్ పరం చేసే దిశలో భాగంగా దాని నిర్వహణను ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించారు. గతంలో ఎఎన్‌ఎల్ పార్సెల్ ద్వారా వస్తువుల రవాణా జరుగుతూ ఉండేది. 2019లో ఎపిఎస్‌ఆర్‌టిసి కార్గో సేవలను ప్రారంభించింది. ఆర్‌టిసి అధికారులే ఈ బాధ్యతగా నిర్వహించేవారు. కాలానుగుణంగా మార్పులు చేస్తూ కాంట్రాక్టర్లకు అప్పజెప్పి సూపర్‌వైజర్ మాత్రం ఎటిఎం స్థానంలో ఉన్న ఒక అధికారి మార్కెటింగ్ చేసేందుకు సహాయకులను పెట్టుకుని నిర్వహిస్తున్నారు. ప్రధాన నగరాలకు వస్తువులను రవాణా చేస్తున్నారు. ఈ రవాణా చేయడం ద్వారా ఆర్‌టిసికి ప్రతిరోజు రూ.లక్ష ఆదాయం వస్తున్నట్లు అంచనా. అయితే కార్గో నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడంతో అందులో పని చేసే కార్మికుల జీవితం అగమ్య గోచరంగా తయారైంది. నిరుద్యోగంతో అల్లాడుతున్న యువత శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని కాంట్రాక్టర్లు డబ్బులు దండుకుంటున్నారు. ఆర్‌టిసిలో కార్గో ద్వారా వస్తువుల రవాణా చేసే బాధ్యత తీసుకోవడం వల్ల వారు ఆడింది ఆట పాడింది పాట లాగా మారింది. కార్గోలో కాంట్రాక్టర్ 20 మందితో పని చేయాల్సి ఉంది. కంప్యూటర్ పరిజ్ఞానం మహిళలు యువకులను వారికి నెల నెల జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో రెండు మూడు నెలలు జీతాలు రాక మానేస్తున్నారు. వారికి ప్రతి నెల రూ. ఎనిమిది వేల నుండి రూ. 15,000 వరకు జీతాలు ఇవ్వాల్సి ఉంది. కాగా వివిధ కారణాలు చూపిస్తూ వారి జీతాలలో కోతలు పెడుతున్నారు. సెలవులు ఇవ్వకపోవడంతో అందులో పని చేసే కార్మికులు ఆ పనులను వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు. వెళ్ళిపోయిన వారికి జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారు. ప్రతినెలా జీతాలు ఇస్తూ శాశ్వతంగా వారిని ఉద్యోగాల్లో ఉంచుకుంటే పిఎఫ్ సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. మూడు షిఫ్టులలో కార్మికుల పని చేయాలి. ఇందులో పని చేసే వారికి సతాయింపులు కూడా పెరిగాయని అంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే సిస్టం ఆపరేటర్ కు ఐదు నెలలు పని చేయించుకుని రెండు నెలలు జీతం మాత్రమే ఇచ్చి మూడు నెలలు పెండింగ్ పెడుతున్నారని ప్రజాశక్తితో వాపోయారు. కాంట్రాక్ట్ దోపిడీ నుండి నివారించేందుకు ఉన్నతాధికారులు కార్మికుల సంక్షేమం కోరి ప్రతినెల జీతాలు ఇచ్చే విధంగా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కార్మికులు కోరుతున్నారు.



ప్రతినెలలా 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వరు

- తూకం వేసే ఉద్యోగి ఉదయ్

ప్రతినెల 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వడం లేదు అని వే బిల్లు వేసే కంప్యూటర్ ఆపరేటర్లు తెలియజేశారు. ప్రతినెల కేవలం రూ.7000 మాత్రమే ఇస్తున్నారు. పిఎఫ్ కట్ చేస్తామన్నారు ఇంతవరకు చేయలేదు.

తూకాన్ని బట్టి హమాలీ ఇస్తారు

- తూకాన్ని బట్టి హమాలీ ఇస్తారని బాబు చెప్పారు

కార్గో లో 64 మంది పని పనిచేస్తున్నాం. 10 కేజీల వరకు రూ.ఆరు, 60 కేజీలకు రూ.14 , 100 కేజీలకు రూ.23 చొప్పున కూలి ఇస్తున్నారు. మూడు షిఫ్టులలో పనిచేయాల్సి ఉంటుంది. నెలకు రూ.15000 దాకా కూలి పడుతుంది.

ఎస్‌ఐ రాత పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు
-ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్



ఆదివారం నిర్వహించనున్న ఎస్‌ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలకు సంబంధించిన వివరాలను శనివారం విడుదల చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండవ పేపర్ 2 పరీక్షలను నిర్వహించనున్నామన్నారు. కర్నూలు పరిసర ప్రాంతాలో 39 పరీక్షా కేంద్రాలలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. డిఎస్‌పి స్థాయి అధికారులు ఇన్చార్జులుగా ఉంటున్నారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద సిఐ లేదా ఎస్‌ఐ బందోబస్తు పర్యవేక్షిస్తారన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు తీసుకురావాలన్నా రు. ఒక బ్లాక్ లేదా బ్లూ బాల్‌పెన్ను తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందే పరీక్ష హాలులోనికి అనుమతిస్తామన్నారు. ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించబోరన్నారు. మొబైల్స్ , ఇతర డిజిటల్ పరికరాలకు అనుమతి ఉండదు, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోనున్నామన్నారు. ఈ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

విద్యార్థి ఆత్మహత్య....

ప్రజాశక్తి -తుగ్గలి

తుగ్గలి మండలం పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న అనిల్(15) తల్లిదండ్రులు మందలించారని పురుగు మందు తాగి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు , తలిదండ్రుల వివరాల ప్రకారం....చనుగుండ్ల గ్రామానికి చెందిన అనిల్ తుగ్గలి మండలం పెండేకల్లు ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి తల్లిదండ్రులు బాగా చదవాలని మందలించారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు మందలించారనే మనస్థాపంతో అనిల్ ఏకంగా పురుగుమందు తాగాడు. అపస్మారక స్థితిలో పడివున్న కుమారుడని చూసి తల్లిదండ్రులు పెద్దయ్య, సరస్వతి హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మతి చెందాడు. విద్యార్థిని తల్లిదండ్రుల మందులించడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధ పాలన

- ప్రజాస్వామ్యం ఖూని
-కర్నూలు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి ఆరోపణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా జగన్ రెడ్డి పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని అడుగడుగునా ఖూనిచేస్తూ, పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. తూగో జిల్లా అనపర్తిలో చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శనివారం కర్నూలు నగరంలోని బుధవారపేటలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పిజి. నర్సింహులు యాదవ్, ఎస్. అబ్బాస్ కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు మూడు రోజుల పర్యటనకు సంభందించి ముందుగానే పోలీస్ డిఎస్‌పి అనుమతులతో తన పర్యటన కొనసాగిస్తున్నా సభను అడ్డుకోవడం దారుణమన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే ప్రజలు నిరసన తెలియజేస్తా రు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు చంద్రబాబు కాన్వాయిని అడ్డుకొని రోడ్డుపై బైఠాయించడం ఎంతవరకు సమంజసం ఆన్నారు. పోలీస్ వాహనాలను అడ్డుపెట్టి వారిని వెళ్లకుండా వారించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పటికే చివరి అంకంలో ఉన్న వైసిపి పాలన అరిపోయే దీపంలా కొట్టుమిట్టాడు తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్ గురించి కేంద్రప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనీ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసున్న ముఖ్యమంత్రి జగన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు యువత అధ్యక్షులు అబ్బాస్, కార్పొరేటర్ కె.పరమేష్, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు, సత్రం రామకృష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి, ఏసన్న, నాగరాజుయాదవ్, రమేష్‌బాబు, జూటూరి రవి, చంద్రశేఖర్, నరేంద్రనాథ్, ఇలియాజ్, రమీజ్, అఖిల్, చంద్రమోహన్ పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న సోమిశెట్టి, అబ్బాస్, నరసింహులు యాదవ్

శ్రీగిరికి యాత్రికుల కాలినడక

ప్రజాశక్తి-ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం దారులంతా ఈవారం యాత్రికుల కాలినడక సందడి కనిపించింది. గత మూడేళ్ల నుంచి కరోనా కారణంగా తగ్గిన కాలినడక యాత్రికులు ఈ సారి పెరిగారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుంచి యాత్రికులు భారీగా తరలి వచ్చారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి శ్రీశైల క్షేత్రం వరకు దాదాపు 40 కిలోమీటర్లు భక్తులు కాలినడకన వెళ్లేవారితో ఈవారం రాత్రి పగలు శివన్నామస్మరణ వినిపించింది. వివిధ ప్రాంతాల నుంచి వెంకటాపురానికి, శ్రీశైలానికి ఎపిఎస్‌ఆర్‌టిసి, కెఎస్ఆర్‌టిసి స్పెషల్ బస్సులు నడిపింది. పలు స్వచ్ఛంద సంస్థలు యాత్రికులకు భోజన, అల్పాహార ఏర్పాట్లను చేశాయి. రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించారు. ప్రభుత్వం తరుపున కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ ఇబ్బందులు తప్పలేదు. కాలినడకన వెళ్లిన వారు తాగునీటి కోసం అనేక తంటాలు పడ్డారు. లక్షలాది జనం శ్రీశైలానికి చేరుకున్నారు. అంచనాలకు మించి జనం రావడంతో సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వచ్చాయి. నంద్యాల జిల్లాకు చెందిన కలెక్టర్ ఎస్‌పి, ఇతర ఉన్నతాధికారులు ఈవారమంతా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లతో నిమగ్నమయ్యారు. మొత్తానికి శ్రీగిరి ఈవారం కిటకిటలాడింది. పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లను చేశారు.

పప్పుశనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేశారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.5335 మద్దతు ధర ప్రకటించింది. దిగుబడులు వచ్చేనాటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం, మద్దతు ధర ఇవ్వకపోవడంతో దాదాపు 80 శాతం మంది రైతులు క్వింటాలుకు రూ.4500లకే ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకున్నారు. ఆలస్యంగా ప్రభుత్వం స్పందించి అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాము రైతులు కూడా అదే తరహాలో ఆందోళన చెందుతున్నారు. కర్ణాటక నుంచి కర్నూలు మార్కెట్‌కు వాము రావడంతో ధర పడిపోయిందని అంటున్నారు.

'అప్పర్ భద్ర' ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో జాతీయ హోదా ప్రకటించి నిర్మాణానికి రూ.5300 కోట్లు కేటాయించింది. కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో లబ్ధిపొందడానికి బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని, రాయలసీమ జిల్లాలకు నష్టం కలిగించే నిర్ణయమని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజాసంఘాలు నిరసన తెలిపాయి. కలెక్టరేట్ల వద్ద ధర్నాచేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. విశాఖపట్టణం ఒక్కటే అనే తరహాలో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ప్రకటనలు ప్రజలను ఆందోళనకు గురిచేసింది. సినీ నటుడు రామ్‌చరణ్ చిత్రషూటింగు బృందం కర్నూలులో కర్నూలులో పర్యటించింది. రామ్‌చరణ్ తదితర నటీనటులు సందడి చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. దామోదరం సంజీవయ్య 162 వ జయంతిని జిల్లా ప్రజలు జరుపుకున్నారు. జడ్‌పి స్థాయి సంఘ సమావేశాలకు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. వైసిపి అధిష్టానం జరిపిన సర్వేలో కొందరుకి వచ్చే ఎన్నికల్లో టికెట్లు రావని అసంతృప్తితో ఉన్నారని కిందిస్థాయి క్యాడర్‌లో చర్చ జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జీవితచరిత్రలోని విధ్వంసకర ఘట్టాలను బిబిసి రిలే చేసిందని ఆసంస్థపై కక్షగట్టి ఐటి దాడులు చేయించింది. స్వచ్ఛ భారత్ కార్మికుల జీతాలు చెల్లించాలని నిరసన తెలిపారు. ఉద్యోగుల జీతాలకు చట్టబద్ధత కల్పించి ఆర్థిక భద్రతను చేకూర్చాలని సదస్సులు, సమావేశాలు, నిరసనలు తెలిపారు.

మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సంఘాలు కలెక్టరేట ఎదుట ధర్నాచేసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. దీంతో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. విద్యార్థి, ఉపాధ్యాయ, కార్మిక , యువజన , మహిళా తదితర సంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తినరసింహారెడ్డి తరుపున విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆవును కౌగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు, హిందూ సంస్థలైన ఆర్‌ఎస్‌ఎస్ లాంటి సంస్థలే వ్యతిరేకించడంతో నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. టర్కీ, సిరియా భూకంప బాధితుల కోసం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.



నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో టి.షడ్రక్ స్మారక ఉచిత వైద్య శిబిరం ఫిబ్రవరి 19న ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లక్ష్మీనగర్‌లోని వికాస్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్ శేషయ్య, పొదుపు గ్రూపుల నాయకురాలు ఉమాదేవి శనివారం ఒకసంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీకర్ ఎముకల వ్యాధి నిపుణులు, డాక్టర్ శశాంక్ రెడ్డి పీడియాట్రీషియన్, డాక్టర్ వినోద్ ఫిజీషియన్, డాక్టర్ షబానా స్త్రీ వ్యాధి నిపుణులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ ఆర్థో ఎముకలు సమస్యలు చిన్నపిల్లల వ్యాధులు , సాధారణ జబ్బులు చూస్తారని తెలిపారు. లక్ష్మీ నగర్ ప్రాంత వాసులు, తమకు పరిచయం ఉన్న వ్యక్తులందరికీ తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


దిన్నెదేవరపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయులు

చంద్రబాబు సభను అడ్డుకోవడం అప్రజాస్వామికం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: అనపర్తి నియోజవర్గంలో ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు సభను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని కర్నూలు మండల అధ్యక్షులు బుర్ర వెంకటేశ్ నాయుడు అన్నారు. ఈ సంఘటనకు నిరసనగా కోడుమూరు నియోజక వర్గం దిన్నెదేవరపాడులో వెంకటేష్ నాయుడు నేతత్వంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని నిరసనను వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. వెంకటేష్ నాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన, బ్రిటిష్ పరిపాలనను గుర్తుకు తెస్తోందని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతుంటే పోలీసులను ప్రయోగించి చంద్రబాబు సభను అడ్డుకోవడం నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. 2024 ఎన్నికల్లో ఈ పిచ్చి తుగ్లక్‌ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టి బంగాళాఖాతంలో కలపడం ఖాయమని అన్నారు. బిసి సెల్ పార్లమెంటు అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, మైనార్టీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు సయ్యిద్ బాష, కార్యదర్శి షేక్షావలి, దిన్నెదేవరపాడు గ్రామ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, చిత్రసేనుడు, టిడిపి సీనియర్ నాయకులు, అంబేద్కర్ నగర్ మనోహర్, మధు సుధన్ ఆచారి, గార్గేయపురం గ్రామ అధ్యక్షుడు సోఫీ బేగ్ , గంగారం, ఉల్చల బషీర్ బాషా, రహమాన్ బాషా, బోయకుమర్ , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు


భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న నిర్వహకులు

జగన్నాథ గట్టుకు భక్తుల తాకిడి

ప్రజాశక్తి -కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లాలోని శివాలయాల్లోని కాలువబుగ్గ , జగన్నాథగట్టు తదితర శివాలయాల్లో భక్తులు మహాశిరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు జగన్నాథ గట్టుపై మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. విజ్ఞాన సేవా సమితి వారి ఆధ్వర్యంలో విజ్ఞాన సేవా సమితి అధ్యక్షులు రామిరెడ్డి,ఉపాధ్యక్షులు రమణారెడ్డి ,మద్దిలేటి ,ప్రధాన కార్యదర్శి సుంకన్న ,కోశాధికారి రమణయ్య ,కార్యవర్గ సభ్యులు మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ రూపాల సంగమేశ్వర స్వామి జగన్నాథం గట్టుకు వచ్చిన భక్తులకు చల్లని, మజ్జిగ ,శనగ గుగ్గిల్లో ప్రసాదం ,మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి సద్దుల మధు కిషోర్ పర్యవేక్షించారు. కోడుమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంచార్జ్ మీసాల ప్రేమ్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

గూడూరు: గూడూరు నగర పంచాయతీలో ఉన్న గొల్ల వీధిలో ఉన్న శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆది దంపతులైన శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చరణ్‌కుమార్, మేకలు నడిపెనగాల ఇంటి నుండి కల్యాణోత్సవానికి ఊరేగింపుగా బీరప్ప దేవాలయానికి తీసుకువెళ్లారు. పార్వతీ పరమేశ్వర కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని మాజీ కౌన్సిలర్ చరణ్ కుమార్ పేర్కొన్నారు.

సి బెళగల్ : మండలంలోని యనగండ్ల, బెళగల్, పోలకల్, కొండాపురం గ్రామాల్లోని శివాలయాల్లో శనివారం శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు వేలాదిగా వెళ్లి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించుకొగా నేడు జరిగే సీతారాముల కళ్యాణం కార్యక్రమాలను సిద్ధపాటులో నిమగ్నమయ్యారు.

బోడి బండలో శివరాత్రి వేడుకలు..

తుగ్గలి : మండలం పరిధిలోని బోడకొండలో వెలిసిన తిమ్మ గురుడు, పకీరప్ప దేవాలయాలతో పాటు తుగ్గలి, శభాష్ పురము, ముక్కెళ్ల మారెళ్ళ శనివారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న గుండె దేవాలయంలో సర్పంచి ప్రభాకర్ రెడ్డి ఆలయ ధర్మకర్త సుదర్శన్ రెడ్డిలో ప్రత్యేక పూజలు, అదేవిధంగా ఒకేరప్ప దేవాలయంలో ధర్మకర్త అప్పా వేణుగోపాల్, అప్ప బ్రదర్స్ ప్రత్యేక పూజ నిర్వహించినారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మద్దికెర మండలం మదినంతపురం గ్రామానికి చెందిన శ్రీరాములు శివరాత్రి రథోత్సవంకు వచ్చిన భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు.


గూడూరులో విగ్రహాల ఊరేగింపు


తుగ్గలి బోడి బండలో ......

సొసైటీ చైర్మన్ల పదవీకాలం పెంపు

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి పరపతి సంఘం చైర్మన్ మాదిరెడ్డి విజయలక్ష్మి, మారెళ్ళ అశోక పరపతి సంఘం చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి చైర్మన్గా మరో ఆరు నెలల పాటు కొనసాగిస్తూ కెడిసిసి జిల్లా కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉప్పర్లపల్లి సహకార సంఘం చైర్మన్ విజయలక్ష్మి, డైరెక్టర్లు బెస్త శేఖర్, బి.రంగనాథ్, అదేవిధంగా మారెళ్ళ అశోక పరపతి సంఘం చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి, డైరెక్టర్లుగా మధుసూదన్ రెడ్డి, తిమ్మప్పలను మరో ఆరు నెలల పాటు కొనసాగే విధంగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి మరింత బలోపేతానికి కృషి చేస్తామని సొసైటీ చైర్మన్లు అట్లా గోపాల్ రెడ్డి, విజయలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం రైతులకు రుణాలను అందిస్తున్నామని తెలిపారు. మరిన్ని రుణాలు కూడా రైతులకు అందిస్తామన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక ఇందిరా గాంధీ మెమోరియల్ పాఠశాలలో యుటిఎఫ్ కర్నూలు నగర కమిటీ సమావేశం నిర్వహించారు. నాయకులు ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ముఖాధారిత హాజరును రద్దు చేయడమే కాకుండా బోధనేతర పనులను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి లను గెలిపించాలనికోరారు. అనంతరం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మణికంఠ ఇబ్రహీంలను , ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, జిల్లా ఆడిట్ కన్వీనర్ మద్దిలేటి, రాష్ట్ర కౌన్సిలర్ యెహోషువ ఇతర నాయకులు పాల్గొన్నారు.


వైవి రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న కర్నూలు ఆర్‌టిసి -2 డిపో కార్మికులు , ఉద్యోగులు

వైవి.రావు గుండెపోటుతో ఆకస్మిక మృతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వైవి.రావు (60) శుక్రవారం రాత్రి విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో ఆయన స్వగహంలో గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందారు. ఆయన మరణానికి చింతిస్తూ కర్నూలు–2 డిపోలో డిపో కార్యదర్శి జి.మహేశ్వరరావు అధ్యక్షతన శనివారం నివాళులర్పించారు. ఎంప్లాయిస్ యూనియన్ ఆర్‌టిసి రీజనల్ కార్యదర్శి ఎవి.రెడ్డి మాట్లాడుతూ ఆయన కమ్యూనిస్టుగా ఉంటూ కార్మిక శ్రేయస్సు కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు. ఆర్‌టిసిలో ఇబ్రహీంపట్నంలో కండక్టర్‌గా చేరారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శిగా ఆయన ఉద్యమ ప్రస్థానం మొందలయిందన్నారు. ఎంప్లాయిస్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి వరకు ఎదిగారన్నారు. కర్నూలులో ఈనెల మొదటి వారంలో జరిగిన అమరావతి జెఎసి మహాసభలు విజయవంతం కావడానికి అమరావతి జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా విశేష కృషి చేశారన్నారు. అనతికాలంలోనే అమరావతి జెఎసి సెక్రటరీ జనరల్ బాధ్యతలు చేపట్టి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. శుక్రవారం రాత్రి కూడా ఒక ప్రైవేట్ టివి ఛానల్‌లో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. అంతలోనే తెల్లవారే లోగా ఆయన మరణించిన వార్త మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. రీజినల్ కోశాధికారి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ ఆయన కుటుంబం మనోధైర్యంతో ఉండాని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు జివి.రెడ్డి ,ముఖ్య సలహాదారు సుబ్బయ్య, ప్రచార కార్యదర్శి సుజయ్‌రాజు , రాజశేఖర్, రాముడు, హుస్సేన్, గ్యారేజీ కార్మికులు కృష్ణ, ప్రసాద్, పెద్ద స్వామి, ప్రసాద్ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం గొల్లపూడిలో అంత్యక్రియలు నిర్వహించారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పత్తికొండ : వైసిపి ప్రభుత్వంలో అరాచక పాలనకు విసుగిపోయి టిడిపిలోకి చేరుతున్నట్లు ఎడవలి గ్రామస్తులు పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర మండలం ఎడవలి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శనివారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కెఇ, శ్యాంబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామ టిడిపి నాయకులు నంది జయ రాముడు, ఆకుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో పత్తికొండ కార్యాలయం చేరుకున్న వారికి టిడిపి కండువాలు కప్పి కెఇ.శ్యాంబాబు టిడిపిలోకి ఆహ్వానించారు.

పిడిఎఫ్ బలపరుస్తున్న
ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి
- సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి-ఆలూరు

యుటిఎఫ్, ఎస్‌టియు, వివిధ ప్రజాసంఘాలు బలపరుస్తున్న పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు కోరారు. శనివారం మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు, భృతి కూడా కల్పించాలని, ప్రభుత్వాలపై దశలవారీగా ఆందోళన చేశారని చెప్పారు. అలాంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపించాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా పాల్గొన్నారు.


పెద్దహోతూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

గుడిసె కృష్ణమ్మకు మతిభ్రమించింది
- ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం - వైసిపి మహిళా నాయకులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గుడిసె కృష్ణమ్మకు మతి భ్రమించిందని, టిడిపిలో నాయకురాలిగా చెప్పుకుంటూ రోజూ సోషల్ మీడియా ముందుకొచ్చి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిపై, ఆయన తనయుడు మనోజ్ రెడ్డిపై, వైసిపి నాయకులపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని వైసిపి మహిళా నాయకులు హెచ్చరించారు. శనివారం వైసిపి కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి మహిళా నాయకులు జులేకాబీ, ఆదోని మహిళా విభాగం అధ్యక్షులు శ్రీలక్ష్మి మాట్లాడారు. కృష్ణమ్మకు ధైర్యం ఉంటే ఎమ్మెల్యే కుటుంబం కానీ, వైసిపి నాయకులు కానీ, అక్రమంగా, అన్యాయంగా, దౌర్జన్యంగా ఎవరి భూములైనా, స్థలాలైనా కబ్జా చేసినట్లు నిరూపించాలని తెలిపారు. లేకపోతే అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మిల్లులు మూతపడ్డాయని, ఆదోని ఎడారిగా మారిందని, యువతకు ఉపాధి అవకాశాలు లేవని మాట్లాడే కృష్ణమ్మ మిల్లుల గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. కొత్తారిమిల్లు, రాయలసీమ మిల్లు లాంటి పెద్ద ఫ్యాక్టరీలు అన్నీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మూతపడ్డాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, యువనేత జయమనోజ్ రెడ్డి రెండురోజుల క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి మెడికల్ కళాశాల, ఆదోని ఫోర్ లైన్ బైపాస్, పట్టణంలోని రోడ్ల విస్తరణకు, డిగ్రీ కళాశాల విషయాలు చర్చించి నిధుల విడుదలకు కృషి చేశారని చెప్పారు. కృష్ణమ్మ అబద్ధాలు మానుకుని వాస్తవాలు మాట్లాడితే ఎప్పుడో ఒకరోజు నాయకురాలిగా గుర్తింపు పొందుతారని తెలిపారు. లేకపోతే ఎప్పటికీ కార్యకర్తగానే మిగిలిపోతారని చెప్పారు. ఇంట్లో కూర్చుని మైక్ ముందు పెట్టుకుని ఆరోపణలు చేస్తున్న కృష్ణమ్మకు టిడిపిలో ఏ కేడర్ ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంజుల, శోభారాణి, శ్రీదేవి, సుగుణ, నాగలక్ష్మి, అన్నపూర్ణమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి మహిళా నాయకులు

యువత సహకారంతో అభివృద్ధి వైపు అడుగులు
- కుందనగుర్తి సర్పంచి కొండా పురుషోత్తం

ప్రజాశక్తి - చిప్పగిరి

బాగా చదువుకొని ప్రయోజకులైన కొంతమంది యువత ఆర్థిక సహకారంతో కుందనగుర్తి గ్రామం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని సర్పంచి కొండా పురుషోత్తం తెలిపారు. శనివారం ఆయన గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ పంచాయతీలో డబ్బులు లేవని తెలుసుకొని గ్రామం అభివృద్ధిలో వెనకబడకూడదని యువత కూడా కొంత డబ్బును పోగు చేసిందని తెలిపారు. గ్రామ బస్టాప్ నుంచి గ్రామం చివరి వరకు కొత్తగా విద్యుత్ స్తంభాలు నాటించి వాటికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించినట్లు చెప్పారు. అలాగే నీటి సమస్య తలెత్తకుండా ఒహెచ్ఆర్ ట్యాంకుకు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం, సహకారం అందించాలని కోరారు. యువతను ఒకే తాటిపైకి తెచ్చిన చంద్రశేఖర్, కొండా ఆంజనేయులు, విజయ్ రెడ్డి, నాగభూషణం, యుగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు కొండా నెట్టప్ప, సోమశేఖర్, మేఘనాథ్, వెంకటేష్, దని, రవి పాల్గొన్నారు.


గ్రామ యువతతో సర్పంచి కొండా పురుషోత్తం

టిడ్కో గృహ కేటాయింపు ఎప్పుడో..?
- అంతా సిద్ధమంటున్న అధికారులు - జరగని గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - ఆదోని

పేదోడికి గూడు కల్పించి సొంతింటి కల సాకారం చేస్తామని ప్రభుత్వాలు చెబుతూనే ఉన్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూనే ఉన్నాయి. తమ సొంతింటి కల కలగానే మిగులుతుందని పేదలు నిరుత్సాహ పడుతున్నారు. పేదల సొంతింటి కల సాకారం చేస్తామని జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వడంతో ఇల్లు లేని వారందరూ హర్షించారు. తాము అధికారంలోకి రాగానే టిడ్కో ఇల్లు సరిపడే మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి పేదలకు కేటాయిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా టిడ్కో గృహాలు నిరుపయోగంగానే ఉన్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి గృహ సముదాయం నిర్మించినప్పటికీ రాజకీయ పేచి కారణంగా పిచ్చుక గూళ్లుగా మారుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

నిరుపయోగంగా గృహాలు

ఆదోని పట్టణ శివారులోని సిరుగుప్ప రోడ్డులో గత టిడిపి హయాంలో టిడ్కో గృహ నిర్మాణం మొదలైంది. నిర్మాణ సముదాయం పూర్తి కాకుండానే అప్పటి ప్రభుత్వం హడావుడిగా కొందరితో గృహ ప్రవేశాలు కల్పించి అంతా పూర్తయిందని నమ్మించే ప్రయత్నం చేసింది. అక్కడ మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, డ్రెయినేజీ సదుపాయాలు లేకపోవడంతో గృహ ప్రవేశాలు చేసిన వారు సైతం అటు వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అక్కడ వసతులు కల్పిస్తారని అందరూ ఆశించారు. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గృహాలకు రంగులు



వేయించారని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అంతా సిద్ధం చేశామని హడావుడిగా మంత్రి ఆదిమూలపు సురేష్‌తో గృహాలను ప్రారంభింపజేశారు. ఆ ప్రక్రియ జరిగి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు పేదలకు గృహాలు కేటాయించకపోవడంతో కళ్లకు కాయలు కాసేలా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.

టిడ్కో గృహ సముదాయంలో 4,720 గృహాల నిర్మాణం చేపట్టారు. అందులో రూ.500 డిపాజిట్ చెల్లించిన వారి గృహాలు 4200 కాగా వారందరికీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని అధికారులు చెబుతున్నారు. రూ.25 వేలు డిపాజిట్ చెల్లించిన వారికి 160 గృహాలు మంజూరు కాగా ఇప్పటికే 90 గృహాలు లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేశామని అధికారులు వివరిస్తున్నారు. రూ.50 వేలు డిపాజిట్ చెల్లించిన వారికి 352 గృహాలు మంజూరయ్యాయని, అందులో 140 గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

త్వరలోనే లబ్ధిదారులకు అప్పగిస్తాం
- శివ, సిఎల్‌టిసి



టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఊపందుకుంది. ఇప్పటికే 1500 మంది లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించాం. విద్యుత్తు మీటర్ సమస్య కూడా పరిష్కరించాం. కనెక్షన్ కోసం లబ్ధిదారులు రూ.450 చెల్లించే విధంగా ట్రాన్స్‌కో అధికారులతో ప్రభుత్వం మాట్లాడింది. డాక్యుమెంట్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు చెబుతున్నాం. కొందరు లబ్ధిదారులు చనిపోవడంతో డాక్యుమెంటేషన్ సమస్య ఉంది. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తాం.

తాగునీటి సదుపాయం కల్పిస్తాం
- రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్



బసాపురం, పర్వతాపురం ఎస్ఎస్ ట్యాంకుల నుంచి టిడ్కో గృహ సముదాయానికి పైపులైను ఏర్పాటు పూర్తయింది. చిన్న, చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తాం. టిడ్కో గృహ సముదాయం సమీపంలోనే ఆస్పత్రి, స్కూలు, పార్కు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతోంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే గృహ ప్రవేశాలు చేయిస్తాం.

నిబంధనలకు నీళ్లు..!
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు - గ్రామీణ ప్రాంతాలనూ వదలని ల్యాబ్ నిర్వాహకులు


ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్, డయాగ్నోస్టిక్ సెంటర్లు (ల్యాబ్‌లు) విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. కనీస నిబంధనలు కూడా పాటించడం లేదు. ప్రస్తుతం నిర్వాహకులు గ్రామీణ ప్రాంతాలను కూడా వదలడం లేదు. పూర్తి స్థాయి అనుమతి పత్రాలు, అర్హత ప్రమాణాలు పాటించకుండానే చాలా మంది ల్యాబ్‌లను నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మెడికల్ ల్యాబ్‌లపై నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మెడికల్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసేందుకు ఏర్పాటైన ప్రత్యేక కమిటీలు సైతం మొక్కుబడిగానే పని చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. మెడికల్ ల్యాబ్‌ల పరిస్థితి ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా ఉంది. వివిధ పరీక్షలకు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని రోగులు వాపోతున్నారు. ఒక్క ఆదోని పట్టణంలోనే సుమారు 30కి పైగా ల్యాబ్ సెంటర్లు ఉన్నట్లు సమాచారం.

ఇష్టారాజ్యంగా మెడికల్ ల్యాబ్‌ల ఏర్పాటు

మెడికల్ ల్యాబ్‌ల్లో రక్త, ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను అమలు చేయకుండా కొన్ని ల్యాబ్‌ల యజమానులు పేదలను దోచేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. రూ.350లకు చేయాల్సిన లిపిడ్ ప్రొఫైల్‌కు కొన్ని ల్యాబ్‌ల్లో రూ.500 వరకూ తీసుకుంటున్నారని, హెచ్ఐవి కిట్ రూ.75, రూ.300 వరకూ వసూలు చేస్తున్నారని పలువురు రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. ఆస్పత్రుల్లోని ల్యాబ్‌ల్లో ఈ దోపిడీ మరీ దారుణంగా ఉంటోందని బాధితులు పేర్కొంటున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే మెడికల్ ల్యాబ్‌ల్లో వివిధ పరీక్షల పేరుతో జరుగుతున్న దందాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మెడికల్ ల్యాబ్‌ల్లో పరీక్షల పేరుతో సాగుతున్న దోపిడీ ఒక ఎత్తయితే, అసలు ల్యాబ్‌ల నిర్వహణలో కనీస నిబంధనలు పాటించకపోవడం ఆందోళనకరంగా మారుతోంది. జిల్లావ్యాప్తంగా 700 వరకూ ల్యాబ్‌లు ఉన్నట్లు అంచనా. వీటిలో ఆదోని పట్టణంలో, రూరల్ ప్రాంతంలోనే 500 వరకూ ఉంటాయని సమాచారం. వీటిలో చాలా ల్యాబ్‌లు నిబంధనలు పాటించడం లేదని, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు లేకుండానే ల్యాబ్‌లు నడుపుతున్నారనే ఫిర్యాదులున్నాయి. ప్రధానంగా బయో వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో చాలా ల్యాబ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. అలాగే అర్హతలు లేని వారిని తక్కువ జీతాలిచ్చి ల్యాబ్ టెక్నీషియన్స్‌గా పెట్టుకోవడం, వారితోనే పరీక్షలు చేయించడం వల్ల, అలాంటి రిపోర్టులను కొందరు వైద్యులు పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిసింది.



ల్యాబ్ పెట్టుకోవాలంటే...

ల్యాబ్ పెట్టుకోవాలంటే అనేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. డిఎంఎల్‌టి, ఎంఎస్సీ ఎంఎల్‌టి, బీఎస్సీ ఎంఎల్‌టీ తదితర అర్హతలు కలిగిన వారు ల్యాబ్ పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. వివిధ శాఖల నుంచి పూర్తి స్థాయి అనుమతి పత్రాలు, తనిఖీలు పూర్తి చేసిన తర్వాత మాత్రమే డిఎంహెచ్ఒ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఇది వచ్చిన తర్వాతే ల్యాబ్‌ను అధికారికంగా ప్రారంభించాలి. చాలామంది అన్ని అనుమతులు రాకపోయినా ఏదోలా సర్దుబాటు చేసేసి ల్యాబ్‌లను ప్రారంభిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ముందుగా మున్సిపల్ పర్మిషన్ (ట్రేడ్ లైసెన్స్) పొందాల్సి ఉంటుంది. పొల్యూషన్ బోర్డు నుంచి అనుమతి సర్టిఫికెట్ ఉండాలి. బయో మెడికల్ వేస్ట్ రూల్స్ కంప్లీట్‌గా ఫాలో అవ్వాలి. దీనికి సంబంధించి అనుమతి సర్టిఫికెట్ ఉండాలి. ఎమ్‌డి పాంథాలజిస్టు సర్టిఫికెట్ కూడా ఉండాలి. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా ఆయా శాఖల నుంచి అనుమతి సర్టిఫికెట్లన్నీ వచ్చిన తర్వాత వాటిని దరఖాస్తుతోపాటు డిఎంహెచ్ఒ కార్యాలయంలో సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. చాలామంది కీలకమైన కొన్ని శాఖల అనుమతులు లేకుండానే ల్యాబ్‌లు నిర్వహిస్తూ యథేచ్ఛగా దోచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇక ల్యాబ్ పరీక్షల పేరుతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న చార్జీలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు వీటిపై దృష్టి పెట్టాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
- పెళ్లి ఇంట విషాదం

ప్రజాశక్తి - కోసిగి రూరల్



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కోసిగి ఒకటో వార్డులో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... కోసిగికి చెందిన తిప్పరాజు, శకుంతలమ్మ కుమారుడు రాముడు (29) రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం రాముడు చిన్నాన్న కుమారుడు వీరేష్ తిరుగు పెళ్లికి దూదేకొండ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి వస్తుండగా శనివారం తెల్లవారుజామున పత్తికొండకు దగ్గరలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పెళ్లి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని అన్న గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. రాముడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పత్తికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా 'అక్షరశ్రీ' వార్షికోత్సవం



ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అక్షరశ్రీ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు రెండురోజులపాటు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ వేడుకల్లో శనివారం రాత్రి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అలరించాయి. గతంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శివరాత్రి వేడుకలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవనకొండలోని మల్లికార్జున, చెన్నకేశవ, శంకర దేవాలయాల్లో శివ స్వాములు, మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శంకర దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివపార్వతుల విగ్రహాలను ఊరేగించారు. కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో వెలసిన కౌలుట్ల స్వామి ఆలయ సమీపంలో ఉన్న శివాలయంలో ఛైర్మన్ హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.


దేవనకొండలో శివపార్వతుల కల్యాణం

సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమం
- ఆర్‌సిసి నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

రాయలసీమ అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టుల కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమిద్దామని రాయలసీమ కోఆర్డినేషన్ స్టీరింగ్ కమిటీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఎల్ఎల్‌సి నీటి పరిరక్షణ కమిటీ నాయకులు సాయిబాబు, ఉమ్మి సలీం కోరారు. శనివారం స్థానిక ప్రతిభ స్కూల్‌లో ప్రాజెక్టులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో 'అప్పర్ భద్ర' ప్రాజెక్టు నిర్మాణంపై ఆంధ్రా రాష్ట్ర నాయకులు, జిల్లా మంత్రులు నోరు విప్పడం లేదన్నారు. ఇప్పటికీ కళ్లు తెరవకపోతే రాబోయే రోజుల్లో రాయలసీమలో తాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. రాయలసీమ జిల్లాలు తుంగభద్ర ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. తుంగభద్ర జలాశయంపై 'అప్పర్ భద్ర' నిర్మిస్తే, కింది భాగంలో ఉన్న తుంగభద్ర జలాశయానికి నీరు రావడం కష్టమవుతుందని తెలిపారు. జిల్లాలో వేదవతి, ఆర్‌డిఎస్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని చెప్పారు. మిగులు జలాల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాగు నీటి జలాలు పుష్కలంగా ఉన్నా వాటిని వినియోగంలో తీసుకు రావడంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. ఆదోని డివిజన్‌లో వేల మంది సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. ఈనెల 25న ఆర్‌డిఎస్ నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి 27న ఆదోనిలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా సంఘాలు, రైతులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టిప్పు సుల్తాన్, దస్తగిరి, రాజు, రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌సిసి నాయకులు

శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు
-శ్రీమఠంలో పీఠాధిపతుల విశేష పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శివాలయాలతో పాటు శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో కూడా శివ నామస్మరణతో మార్మోగాయి. శనివారం శివరాత్రి సందర్భంగా స్థానిక పాత ఊరులో రామలింగేశ్వర స్వామి ఆలయంలో, రాఘవేంద్ర నగర్ కాలనీలోని శివాలయంలో పూజారులు శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శివలింగాన్ని నిర్మాల్యం చేసి పంచామృతాభిషేకంతో పాటు రుద్రాభిషేకం, బిల్వపత్రార్చనతో విశేష పూజలు నిర్వహించారు. శని త్రయోదశీ సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు నవగ్రహ పూజలతో పాటు శనీశ్వరునికి తైలాభిషేకం చేసి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. శని త్రయోదశీ, మహా శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది.


పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

నందవరం : గుర జాల శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయం శివ నామ స్మరణతో మార్మోగింది. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజ సేవలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వడంతో భారీ ఎత్తున దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇఒ దినేష్ అన్ని ఏర్పాట్లు చేశారు. వేసవి కావడంతో క్యూలైన్ భక్తులకు ప్రత్యేకంగా తాగునీటి వసతిని కల్పించారు. ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తనయుడు, వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సిఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు మహేష్ కుమార్, తిమ్మారెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిప్పగిరి : చిప్పగిరిలోని భోగేశ్వర దేవాలయంలో జడ్‌పిటిసి విరుపాక్షి భోళా శంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివరాత్రి అంటే మన ప్రాంత ప్రజలు ఉపవాసం, జాగరణ చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి శివుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు చెరువు తిమ్మప్ప పాల్గొన్నారు.


శివ లింగానికి అభిషేకం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి


చిప్పగిరిలో...

ప్రజాభిమానాన్ని అడ్డుకోలేరు...
- ఓటమి భయంతోనే వైసిపి అడ్డంకులు
- త్వరలో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపిస్తారు
- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న బీవీ



మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభలను అడ్డుకుంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. శనివారం టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పర్యటనలో పోలీసుల ద్వారా అడ్డంకులు, ఆంక్షలు విధించడం రాక్షస పాలనకు నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పనై పోయిందని, ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయకత్వం కావాలని ప్రజలు స్వచ్ఛందంగా పర్యటనకు వస్తుంటే పోలీసులతో అడ్డుకోవడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, సూగూరు బాస్కర్ రెడ్డి, చిలకలడోన హనుమంతు, ఎంపిటిసిలు వెంకటేష్, నరసింహులు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఏబు, శివ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కాన్వాయిని భారీ ఎత్తున పోలీసులు మోహరించి, రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకోవడం పిరికిపంద చర్య అని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. అలాగే స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనలో పోలీసుల ద్వారా జగన్ ప్రభుత్వం చేయిస్తున్న చర్యలు అప్రజాస్వామికమని టిడిపి నాయకులు మండిపడ్డారు. వైసిపి రౌడీ రాజ్యంపై 2024 ఎన్నికల్లో ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోనూ, నియోజకవర్గ స్థాయిలో వైసిపి ఆగడాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని, దమ్ము, ధైర్యం ఉంటే వైసిపి నేతలు రావాలని సవాలు విసిరారు. టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మండల మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, కడివెల్ల మాజీ ఎంపిటిసి పిబి.లింగన్న, టిడిపి పట్టణ మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, ఆఫ్ఘాన్ వలీ బాష పాల్గొన్నారు. **నందవరం**లోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవ రావు దేశాయి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు ఖాసీం వలీ, చిన్న రాముడు, గడ్డం నారాయణ రెడ్డి, రైస్ మిల్ నారాయణరెడ్డి, గోపాల్ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను పోలీసులు భారీ ఎత్తున మోహరించి రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకోవడం పిరికి పంద చర్య అని విమర్శించారు. టిడిపి నాయకులు దావీదు, షరీఫ్, బాలరాజు, పూలచింత షరీఫ్, రఘునాథ్, తులసీ రామ్, వెంకటేష్, ఈరన్న, బసవ, భీమా శేఖర్ పాల్గొన్నారు.


నందవరంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు


ఎమ్మిగనూరు కోట్ల క్యాంపు కార్యాలయంలో

మహారాజ శ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.P.No.2/2023

M. రవికుమార్, వయస్సు 36 సం॥లు,
S/o M. గోరంట్ల, హిందూ, వ్యాపారము,
ఇంటి నెం.430, A.B.M వీది,
వెల్దుర్తి గ్రామము మరియు మండలము,
కర్నూలు జిల్లా. ...పిటిషనర్/అర్జిదారు

Vs

1) ఈడిగ విష్ణువర్ధన్ గౌడు, వయస్సు 35 సం॥లు
S/o శంకరయ్య గౌడు, హిందూ,
వ్యాపారము, ఇంటి నెంబరు. 2-110,
B.C కాలనీ, నర్సాపురము గ్రామము,
వెల్దుర్తి మండలము, కర్నూలు జిల్లా.
2) S.K మాలిక్ బాషా, వయస్సు 32 సం॥లు
S/o నజీర్ అహమ్మద్ బాషా, ముస్లిం, వ్యాపారము,
H.No.14-86/4 I.G. Nagar, వెల్దుర్తి గ్రామము
మరియు మండలము, కర్నూలు జిల్లా.
3) బోయ వెంకటేశ్వర్లు, వయస్సు 47 సం॥లు,
S/o లేట్ బోయ వెంకట్రాముడు, హిందూ, వ్యాపారము,
ఇంటి నెం.7-29, కోలంబావి వీది, వెల్దుర్తి గ్రామము
మరియు మండలము, కర్నూలు జిల్లా.
4) గుండ్రాతి రాఘవేంద్రగౌడు, వయస్సు 34 సం॥లు,
S/o లేట్ గుండ్రాతి జనార్ధన్ గౌడ్, హిందూ,
వ్యాపారము, ఇంటి నెం.3-65, రామాలయము వీది,
వెల్దుర్తి గ్రామము మరియు మండలము, కర్నూలు జిల్లా.
5) B. శివభాస్కర్ రాజు, వయస్సు 43 సం॥లు,
S/o లేట్ B. వెంకటనారాయణ, హిందూ,
వ్యాపారము,
H.No.14-97, I.G. Nagar, వెల్దుర్తి గ్రామము మరియు
మండలము, కర్నూలు జిల్లా.
...రెస్పాండెంట్స్

కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామము మరియు మండల ప్రజలకు తెలియజేయడము ఏమనగా పై నంబరు ఐ.పిలో అర్జీదారు ఎం.రవికుమార్ తండ్రి ఎం.గోరంట్ల వెల్దుర్తి గ్రామము మరియు మండలము, కర్నూలు జిల్లా ఫైనాన్స్ వ్యాపారములో వచ్చిన నష్టములవలన తనను దివాళా దారునిగా తీర్మానము చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు (ఐ.పి.పిటిషన్) చేసినాడు. ఇందుపైన ఎవరికైనా ఆక్షేపణలు వున్న ఎడల 21-2-2023వ తేది పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలను. లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 21-2-2023

M. NAGABUSHANA REDDY, MA, LLB
A.SREEDHAR, BSc, LLB
V.Ravi Prakash, B.A, LLB
S.Heena Begum, B.com (Comp) LLB
అర్జీదారు పరం న్యాయవాదులు,
Dhone-518222, Nandyal (Dt), A.P.
Mobile : 9440294133

ప్రజాశక్తి
ఆదివారం 19 ఫిబ్రవరి 2023 5
నంద్యాల



శ్రీగిరికి యాత్రికుల కాలినడక

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం దారులంతా ఈవారం యాత్రికుల కాలినడక సందడి కనిపించింది. గత మూడేళ్ల నుంచి కరోనా కారణంగా తగ్గిన కాలినడక యాత్రికులు ఈ సారి పెరిగారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ,తదితర రాష్ట్రాల నుంచి యాత్రికులు భారీగా తరలివచ్చారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి శ్రీశైల క్షేత్రం వరకు దాదాపు 40 కిలోమీటర్లు భక్తులు కాలినడకన వెళ్లేవారితో ఈవారం రాత్రి పగలు శివనామ స్మరణ వినిపించింది. వివిధ ప్రాంతాలనుంచి వెంకటాపురానికి, శ్రీశైలానికి ఎపిఎస్ ఆర్‌టిసి, కెఎస్‌ఆర్‌టిసి స్పెషల్ బస్సులు నడిపింది. పలు స్వచ్ఛంద సంస్థలు యాత్రికులకు భోజన, అల్పాహార ఏర్పాట్లను చేశాయి. రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించారు. ప్రభుత్వం తరుపున కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ ఇబ్బందులు తప్పలేదు. కాలినడకన వెళ్లిన వారు తాగునీటి కోసం అనేక తంటాలు పడ్డారు. లక్షలాది జనం శ్రీశైలానికి చేరుకున్నారు. అంచనాలకు మించి జనం రావడంతో సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వచ్చాయి. నంద్యాల జిల్లాకు చెందిన కలెక్టర్ ఎస్పి, ఇతర ఉన్నతాధికారులు ఈవారమంతా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లతో నిమగ్న మయ్యారు. మొత్తానికి శ్రీగిరి ఈవారం కిట కిటలాడింది. పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లను చేసింది.

పప్పుశనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేశారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.5335 మద్దతు ధర ప్రకటించింది. దిగుబడులు వచ్చే నాటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం, మద్దతు ధర ఇవ్వకపోవడంతో దాదాపు 80 శాతం మంది రైతులు క్వింటాలుకు రూ.4500 లకే ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకున్నారు. ఆలస్యంగా ప్రభుత్వం స్పందించి అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాము రైతులు కూడా అదేతరహాలో ఆందోళన చెందు తున్నారు. కర్ణాటకనుంచి కర్నూలు మార్కెట్‌కు వాము రావడంతో ధర పడిపోయిందని అంటున్నారు.

అప్పర్‌తుంగ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో జాతీయ హోదా ప్రకటించి నిర్మాణానికి రూ.5300 కోట్లు కేటాయించింది. కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో లబ్ధిపొందడానికి బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని, రాయల సీమ జిల్లాలకు నష్టం కలిగించే నిర్ణయమని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. కలెక్టరేట్ల వద్ద ధర్నాచేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. విశాఖపట్టణం ఒక్కటే అనే తరహాలో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ప్రకటనలు ప్రజలను ఆందోళను గురిచేసింది. సినీ నటుడు రామ్‌చరణ్ చిత్రషూటింగు బృందం కర్నూలులో కర్నూలులో పర్యటించింది. రామ్‌చరణ్ తదితర నటీనటులు సందడి చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. దామోదరం సంజీవయ్య 162 వ జయంతిని జిల్లా ప్రజలు జరుపుకున్నారు. జడ్‌పి స్థాయి సంఘ సమావేశాలకు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. వైసిపి అధిస్టానం జరిపిన సర్వేలో కొందరుకి వచ్చే ఎన్నికల్లో టికెట్లు రావని అసంతృప్తితో ఉన్నారని కిందిస్థాయి క్యాడర్‌లో చర్చ జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జీవితచరిత్రలోని విధ్వంసకర ఘట్టాలను బిబిసి రిలే చేసిందని ఆసంస్థపై కక్షగట్టి ఐటి దాడులు చేయించింది. స్వచ్ఛ భారత్ కార్మికుల జీతాలు చెల్లించాలని నిరసన తెలిపారు. ఉద్యోగుల జీతాలకు చట్టబద్ధత కల్పించి ఆర్థిక భద్రతను చేకూర్చాలని సదస్సులు, సమావేశాలు, నిరసనలు తెలిపారు.

మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సంఘాలు కలెక్టరేట ఎదుట ధర్నాచేసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నోటిపికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. దీంతో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. విద్యార్థి, ఉపాధ్యాయ, కార్మిక , యువజన , మహిళా తదితర సంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తినరసింహారెడ్డి తరుపున విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆవును కౌగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు, హిందూ సంస్థలైన ఆర్‌ఎస్‌ఎస్ లాంటి సంస్థలే వ్యతిరేకించడంతో నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. టర్కీ, సిరియా భూకంప బాధితుల కోసం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.



శ్రీశైలానికి పోటెత్తిన యాత్రికులు

- ఘనంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు
- నంది వాహనంపై స్వామి అమ్మవార్లు
- పాగాలంకరణ, కళ్యాణోత్సవం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రం శంభో శంకరా... అంటూ శివ నామ స్మరణతో మారుమ్రోగింది.. మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు శనివారం ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడంతో పాతాళ గంగలోనూ స్నానాలు ఆచరించారు. ఆ తర్వాత ప్రధాన వీధులంతా భక్తజన సందోహంతో నిండిపోయింది. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులకు సుమారు ఐదు గంటల సమయం పట్టింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు అలంకార దర్శనాన్ని మాత్రమే ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మ వార్లకు ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం రథశాల వద్ద నుండి ప్రభోత్సవం కార్యక్రమాన్ని నంది గుడి వరకు, అక్కడి నుండి తిరిగి రథశాల వద్దకు వేలాది మంది భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం వాహన సేవలో భాగంగా అక్క మహాదేవి అలంకార మండపంలో నంది వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవాన్ని వివిధ రకాల నృత్య ప్రదర్శనలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య నిర్వహించారు.

పాగాలంకరణ

రాత్రి పది గంటలకు స్వామివారికి లింగోద్భవకాల మహారుద్రాభిషేకం జరిపించారు. నిష్ణాతులైన 11 మంది అర్చకులు మహన్యాసపూర్వకంగా రుద్ర మంత్రాలు పఠిస్తుండగా స్వామి వారికి నాలుగు గంటల పాటు అభిషేకం నిర్వహించారు. లింగోద్భవ కాల మహాన్యాస రుద్రాభిషేకం ప్రారంభం కాగానే పాగాలంకరణ ప్రారంభమయింది. ఈ పాగాలంకరణకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. వివాహాలలో పెళ్లికుమారుడికి తలపాగా చుట్టడం ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అదే ఆచారమే శ్రీశైలం స్వామివారి ఆలయంలో ఆనవాయితీగా పాగాలంకరణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా స్వామివారి ఆలయ విమాన గోపురం ముఖ మండపం నుండి నాలుగు దిక్కులా ఉన్న నందులను కలుపుతూ పాగాను చుట్టారు. ఈ పాగాను శివరాత్రి అనంతరం రోజుకు ఒక మూర చొప్పున సంవత్సరం పాటు నేస్తారు. 365 రోజులు నేసిన ఈ పాగాను శివరాత్రి రోజున పాగాలంకరణ చేస్తారు.


శ్రీశైలం క్షేత్రానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు

స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం

భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు రాత్రి 12 గంటలకు కళ్యాణ మండపంలో వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వేద పండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

దర్శనం వేగవంతమయ్యేలా చర్యలు : కలెక్టర్

భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సూచించారు. శ్రీశైలం దేవస్థానంలోని గంగాధర మండపం వద్ద నుండి శ్రీ కృష్ణదేవరాయ గోపురం వరకు నడుచుకుంటూ వెళ్లి మెడికల్ క్యాంపును కలెక్టర్ సందర్శించారు. అనంతరం క్యూలైన్లలోని భక్తులతో కలెక్టర్ సంభాషిస్తూ ఏర్పాట్లపై ఆరా తీశారు. మంచినీటి సరఫరా కొరత ఉన్నట్లు భక్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మంచినీటి సదుపాయాన్ని కలెక్టర్ కల్పించారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణం, బ్రహ్మానందరాయ గోపురం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. తదుపరి పాగాలంకరణ, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న తదితరులు పాల్గొన్నారు.


నంది వాహన సేవలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మ వార్లు


పాగాలంకరణ చేపట్టిన దృశ్యం


భక్తుల సౌకర్యాలపై మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

సున్నిపెంటలో ప్రయివేటు వాహనదారుల ఆందోళన

- పార్కింగ్‌పై అస్పష్టత
- ప్రయివేటు వాహనాలు నిలిపివేత
- రెండు గంటల పాటు నిలిచిన రాకపోకలు
- అదుపు తప్పిన పరిస్థితి
- ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమతి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి వస్తున్న భక్తుల వాహనాలు అనుకున్న స్థాయికి మించి అధిక సంఖ్యలో రావడంతో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి దారులు నిండిపోయాయి. దీంతో సున్నిపెంటలోని శ్రీశైలం–హైదరాబాదు ప్రధాన రహదారి పార్కింగ్ స్థలం వద్ద ప్రైవేటు వాహనాలను నిలిపివేశారు. ఫలితంగా దాదాపు రెండు గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సున్నిపెంట ప్రాజెక్టు హైస్కూల్ ఆట స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడి నుండి ఆర్‌టిసి బస్సుల ద్వారా ప్రయాణం చేయాలని పోలీసు యంత్రాగం చెప్పారు. దీంతో ప్రైవేటు వాహన దారులు కొంత ఆగ్రహానికి గురై పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. గతంలో ప్రభుత్వం పార్కింగ్ ప్రదేశం నుండి శ్రీశైలానికి ఉచిత బస్సులను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆ ఊసే లేదని భక్తులు నిలదీశారు. మహా శివరాత్రికి ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న శివ స్వాములు ఇరుముడిని ఎత్తుకొని బస్సులలో సాధ్యం కాదని, సొంత వాహనాలకు అనుమతించాలని ఆర్‌టిసి బస్సుల ముందు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పరిస్థితి అదుపు తప్పింది. పరిస్థితిని గమనించిన స్థానిక ఎస్సై గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తులో ఉన్న పోలీసులు భక్తులకు ఎంత నచ్చచెప్పినా వినకుండా ప్రభుత్వానికి, పోలీసులకు, జిల్లా యంత్రాంగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన శివ స్వాములు సొంత వాహనాలలో వృద్ధులు, పిల్లలు ఉండడం వలన ఇక్కడ వాహనాలను వదిలివేస్తే తాగునీటికి, కాలకృత్యాలకు ఎలా తీర్చుకోవాలని పోలీసులను నిలదీశారు. దీంతో పోలీసులు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. శివ స్వాములు, వృద్ధులు, వికలాంగులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కొంతమంది భక్తులు వారి వారి సత్రాలలో రూములు బుక్ చేసుకున్నామని, ఇప్పుడు మా పరిస్థితి ఏమిటని ఎస్ఐ దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రం వారు రావద్దని వారం రోజులు ముందు ప్రకటన చేస్తే శ్రీశైలానికి రాకుండా మరో శివ క్షేత్రానికి వెళ్లే వారమని పోలీసులను నిలదీశారు. స్థానిక పోలీసులు పరిస్థితి చేయి దాటిపోతుందని ఉన్నతాధికారులకు ఫోన్‌లో వివరించడంతో ఎట్టకేలకు వాహనాలను అనుమతించారు. దీంతో వాహనాలు రాకపోకలు సజావుగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఏదేమైనా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


వాహనాలకు అనుమతి ఇవ్వాలని బైఠాయించిన శివస్వాములు


నిరసనతో నిలిచిపోయిన ఆర్‌టిసి బస్సులు



కెపి లక్ష్మీకాంతరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కెపి లక్ష్మీకాంతరెడ్డి(బాబు) మృతి వైసిపికి తీరని లోటని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంకిరెడ్డి పల్లెకు చేరుకుని కెపి రామ్మోహన్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అంకిరెడ్డి పల్లె రామ్మోహన్ రెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బీవీ నాగార్జున రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, గోరువిమానపల్లె జగన్ రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అహోబిలంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలంలో ఈ నెల 26 నుండి జరగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 45 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమన్వయకర్త డా.గంగన్న ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేశారు. ఈ శ్రమదానం వారం రోజులపాటు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గంగన్న మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా శ్రమదానం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా శ్రమదానం చేయడానికి వచ్చామన్నారు. అహోబిలం మఠం వారు సూచించిన విధంగా ఎగువ, దిగువ అహోబిలం ఆలయ ప్రాంగణాలలో, కోనేరు ప్రాంగణంలో పరిసరాలు శుభ్రం చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఇక్కడ సేవ చేయడం విద్యార్థులకు, తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.



శ్రమదానం చేసేందుకు వచ్చిన నంద్యాల డిగ్రీ కళాశాల విద్యార్థులు

యాగంటిలో శివనామస్మరణ

- స్వామి వారికి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పణ


టిటిడి తరపున పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖశైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివనామ స్మరణతో మారు మోగింది. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమా మహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా యాగంటి ఉమామహేశ్వరస్వామికి టిటిడి తరపున పట్టు వస్త్రాలను టిటిడి పాలక మండలి సభ్యులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి సమర్పించారు. యాగంటి దేవస్థానం చరిత్రలో మొట్టమొదటిసారిగా టిటిడి తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. టిటిడి మరో పాలకమండలి సభ్యులు మారుతీ ప్రసాద్ దంపతులు తిరుమల నుంచి పట్టువస్త్రాలను తీసుకరాగా వాటిని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మలు తలపై పెట్టుకుని మేళతాలతో, ఆలయ ప్రధాన అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఊరేగింపుగా బయలుదేరి గర్భగుడిలో స్వామివారికి సమర్పించారు. యాగంటి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డిలు అన్ని ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బనగానపల్లె, అవుకు నందివర్గం ఎస్ఐలు రామిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉమా మహేశ్వర నిత్య అన్నదానం, ఉమామహేశ్వర రైతు అన్నదాన సత్రం, ఆర్యవైశ్య అన్నదాన సత్రం, బ్రాహ్మణ అన్నదాన సత్రం, యాదవ అన్నదాన సత్రాల ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలను ఏర్పాటు చేశారు. దేవస్థానంలో ఏర్పాటు చేసిన రేలారే రేలా కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి దస్తగిరిరెడ్డి, దేవస్థానం పాలకమండలి సభ్యులు బింగిమళ్ళ హనుమాన్ శెట్టి, యామా చిన్న పుల్లారెడ్డి, సంగు రామసుబ్బారెడ్డి, చౌడేశ్వరి దేవస్థానం మజీద్ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు మీరాపురం మనోహర్ రెడ్డి, పాతపాడు వెంకటేశ్వరరెడ్డి, జోలాపురం తిరుపాల్, పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.


దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు


భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్ల, చాగలమర్రి మండలాల్లో శనివారం జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శిరివెళ్ల ఎస్సై శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నుండి నంద్యాలకు వెళుతున్న ఆటోను వెనుక వైపు నుండి కారు ఢీకొనడంతో లక్ష్మీదేవి (55) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కృష్ణుడు, మహబూబ్ బాషా, పీరమ్మ, ఖాదర్ భాషా, వలీ భాష తదితరులు గాయపడినట్లు చెప్పారు. అలాగే నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారిపై పచ్చర్ల సమీపంలో వేప చెట్టుకు సిమెంట్ లారీ ఢీకొనడంతో శేషన్న (53) మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. **చాగలమర్రి:** కడప జిల్లా ప్రొద్దుటూరు కూరగాయల మండిలో పని చేస్తున్న షర్ఫుద్దీన్(29) కూరగాయల నిమిత్తం మాట్లాడేందుకు శిరివెళ్లకు వెళ్లాడు. తిరిగి స్వగ్రామానికి బుల్లెట్ వాహనంపై వెలుతుండగా స్థానిక జాతీయ రహదారిపై చాగలమ్మ వంక సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

శేష వాహనంపై మహా నందీశ్వరుడు

- వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - మహానంది

ప్రముఖ శైవక్షేత్రం మహానంది క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు నంది వాహన సేవతో ఆలయ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి అమ్మవారి దర్శనార్థమై లక్షల సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వచ్చారు. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రి 10 గంటల నుండి క్షేత్రంలో లింగోద్భవ కాలంలో సామాన్య భక్తులు కూడా దర్శనం చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక సేవా టికెట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో మెడికల్ క్యాంపులు, నిత్యాన్నదాన ప్రసాద కౌంటర్లు, మజ్జిగ, తాగునీరు దాతల సహాయంతో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.


శేష వాహనంపై స్వామి అమ్మవార్లు


అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన గుడిసె

వాలంటీర్ గుడిసె దగ్ధం

- రూ. 2 లక్షల ఆస్తి నష్టం - సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో వాలంటీర్ కిరణ్ గుడిసె శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. వాలంటరీగా పని చేస్తున్న కిరణ్ 6 మంది కుటుంబ సభ్యులతో కలిసి గుడిసెలో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో గుడిసెకు నాలుగు దిక్కుల మంటలు వ్యాపించడంతో గమనించిన కుటుంబ సభ్యులు ప్రాణభయంతో ఇంటిలో నుంచి బయటకు పరుగులు తీశారు. వారు కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. అప్పటికే గుడిసె పూర్తిగా కాలిపోయింది. వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం, రూ.20 వేల నగదు కాలి బూడిద అయ్యాయి. అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కట్టుబట్టలతో బయటపడిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు సేవ చేయడం అభినందనీయమని ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ జనార్దన్ శెట్టి అన్నారు. మహానంది క్షేత్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మండల, గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో గరుడనంది వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తహశీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడు అమర్నాథ్, ఉపాధ్యక్షులు కమలాకర్ నాయుడు, సెక్రటరీలు మద్దిలేటి, రాంప్రసాద్, సూరి, ప్రకాష్, పాములేటి తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీశైల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 8 లక్షల మంది

- కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి యుద్ధ ప్రాతిపదికన సేవలు
- వైద్య శిబిరాలలో ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు ఐదున్నర లక్షల మంది, మహాశివరాత్రి పర్వదినం శనివారం దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆధ్వర్యంలో 12 జోన్లుగా విభజించిన శ్రీశైల క్షేత్రంలో జిల్లా ఉన్నతాధికారులను నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీరు, పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల ఉచిత దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు, పార్కింగ్ ప్రదేశాలు, శివదీక్ష శిబిరాలు, ఉద్యానవనాలు తదితర ముఖ్య ప్రదేశాలలో చలువపందిర్లు ఏర్పాటు చేశారు. కాలినడకన వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దారి పొడవునా వైద్యశిబిరాలు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.


మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు, కౌన్సిలర్లు

ఘనంగా దాసి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోనే మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చైర్మన్ తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు నంద్యాల జిల్లా షాప్ కోఆర్డినేటర్ స్వామి దాస్ రవికుమార్, వైసీపీ నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, చైర్మన్ దంపతులకు శాలువులతో పాటు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏబీఎం పాలెంకు చెందిన కౌన్సిలర్ కాటేపోగు చిన్న రాజు, వైసిపి నాయకులు మార్కెట్ రాజు, పట్టణ నిరాశ్ర యుల వసతి గృహం నందు వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు అర్షపోగు ప్రశాంతి, బొల్లెద్దుల రామకృష్ణ, చిన్నికృష్ణ, వైసిపి ఏబీఎం యూత్ కిషోర్, ఎర్రన్న, సురేస్,ప్రవీణ్, సతీష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

అడవికి నిప్పు పెడితే కఠిన శిక్ష

- ఫారెస్టర్ కిషోర్ కుమార్

ప్రజాశక్తి - చాగలమర్రి

నల్లమల అటవీ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి నిప్పు పెడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష తప్పదని చాగలమర్రి మండల అటవీ శాఖ అధికారి కిషోర్ కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన అత్యంత పవిత్ర క్షేత్రమైన భైరవ గుండాలలో అటవీ సంపద వన్యప్రాణుల పరిరక్షణకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించి, ప్రజలకు కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎఫ్ఓ వినీత్ కుమార్, రుద్రవరం రేంజర్ శ్రీపతినాయుడుల ఆదేశాల మేరకు అటవీ సంపాదనను, వన్యప్రాణులను కాపాడుటకు గ్రామ గ్రామాన విస్తృతముగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఎఫ్‌బిఓ నాగేష్, ప్రొటెక్షన్ ఒచర్ల నరసింహ,రాముడు,నర్సయ్య లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రం రుద్రవరంతో పాటు పలు గ్రామాలలో ప్రజలు శనివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రుద్రవరంలోని భ్రమర సంకీశ్వర ఆలయంలో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. నల్లమల్ల అడవుల్లో కొలువైన ఒబ్లెడ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు కాలినడకన వెళ్లి మొక్కులను తీర్చుకున్నారు. **సంజామల** : మండలంలోని నయనాలప్ప క్షేత్రంలో మహాశివరాత్రి పండుగ ఘనంగా జరిగింది. భక్తులు ఉదయం నుంచే పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. **కొలిమిగుండ్ల** : మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బెలిత సుందరేశ్వర స్వామి, గుండు మల్లేశ్వర స్వామి, కనుమ్ల ఉమామహేశ్వర స్వామి, అక్కగుండ మహేశ్వర స్వామి, కోటపాడు శివాలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. **ఆళ్లగడ్డ** : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని, మండలంలోని శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. వేకువ జామునే భక్తులు శివాలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో శ్రీవల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, పరశురామ లింగేశ్వర స్వామికి, పార్వతి దేవి అమ్మవారిని, కాచింతల క్షేత్రంలో కాశీ విశ్వేశ్వరున్ని, అన్నపూర్ణా దేవి అమ్మవార్లను, పట్టణంలోని అమృత లింగేశ్వర స్వామిని


శివాలయంలో జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసిన దృశ్యం


ఇస్కాల గ్రామం సమీపంలోని నందీశ్వర ఆలయంలో..

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

దర్శించుకొని పూజలు చేశారు. శివాలయంలో బ్రహ్మకుమారి సంస్థ వారు భారతదేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేశారు. **పాములపాడు** : మహాశివరాత్రి సందర్భంగా భక్తులు శివాల యాలలో తెల్ల వారుజామునుంచే పూజలు నిర్వహించారు. మండలంలోని ఇస్కాల గ్రామ సమీపంలోని నందీశ్వర ఆలయంలో భక్తులు పోటెత్తారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి భక్తులు ఆలయానికి చేరుకొని మొక్కులను తీర్చుకు న్నారు. ఆలయ ప్రాంతంలో భక్తులకు అల్పాహారంను దాతలు ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ఆత్మకూర్** : పట్టణంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయము నుండి భక్తులు పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పూజలను నిర్వహించారు. జాగరణ సందర్భంగా పౌరాణిక నాటకాలు ను కళాకారులు ప్రదర్శించారు. ఐనదొడ్డేశ్వరం గ్రామ సమీపంలోని నల్లమల అడవుల్లో ఉన్న చిన్న గుమతం దేవాలయ వద్ద భక్తులు పూజలను నిర్వహించారు. **మిడుతూరు** : మండల కేంద్రంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ శైలజ వారి దంపతుల చేతుల మీద అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా కళ్యాణం నిర్వహించారు. గ్రామపెద్దలు రామచంద్రారెడ్డి, రామ్మోహన్, జమాల్ బాషా, నారాయణ, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల** : శివరాత్రి పండుగ సందర్భంగా శనివారం మండలంలోని శివాల యాలు శివనామ స్మరణతో మార్మోగాయి. మండలంలోని పడమర ప్రాతకోటలోని నందీశ్వర, కాశీవిశ్వేశ్వర, తూర్పు ప్రాతకోటలోని నాగేశ్వర, బీరవోలు బిల్వ సమీపాన వెలసిన భీమ లింగం, పగిడ్యాలలోని సర్వేశ్వర స్వామి శివాలయంలో, పాత ముచ్చుమర్రి శివాలయంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఓంకార క్షేత్రంలో రెడ్ క్రాస్ సంస్థ వైద్య సేవలు

బండి ఆత్మకూర్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ సందర్భంగా భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ వైద్య సేవలు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. సేవలు అశోక్, రాజమౌళి,తదితరులు పాల్గొన్నారు.


రెడ్ క్రాస్ సంస్థ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

పోతుల నాగరాజును గెలిపించండి : ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం వీరాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ యాదవ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పాతకోట భాస్కర్, మాల మహానాడు మండల నాయకులు చంద్రబాబు మాట్లాడారు. పోతుల నాగరాజు ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ఉద్యమాలను నిర్మించారు. శాసనమండలిలో ప్రజల గొంతు వినిపించాల ంటే పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించు కున్నారు. మేధావులు ఉపాధ్యాయులు ఆలోచించి ప్రజా సమస్యలపై గళం విప్పి పరిష్కరించే నాయకున్ని ఎన్నుకోవాలన్నారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల


మృతి చెందిన శివ

విద్యుత్ షాక్ తగిలి కుమ్మరి శివ (22) మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాలను శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... లక్ష్మాపురం గ్రామంలో శివ అనే యువకుడు గ్రామంలోని వారి పెద్దనాన్న ఆయిన వెంకటరమణ ఇంటి వద్ద మునగకాయలు తెంచేందుకు మునగ చెట్టు ఎక్కాడు. చెట్టుపై ఉన్న విద్యుత్ తీగలు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు నందికొట్కూరు ప్రభుత్వ వైద్యాశాలకు తరించారు. అప్పటికే శివ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున శనివారం సంఘటణ స్థని పరిశీలించారు. మృతదేహనికి పోస్టుమార్టు నిర్వహించామని ఎస్ తెలిపారు. మృతుడి తండ్రి కుమ్మరి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

పశుగ్రాసం గడ్డివాములు దగ్ధం

- రూ.1.50 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - బేతంచెర్ల



మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో చాకలి ఎర్రగుడి చిన్న మద్దిలేటికి చెందిన పశుగ్రాసం కోసం వేసిన గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. గమనించిన గ్రామస్తులు చుట్టుపక్కల వాళ్ళు గడ్డివాములకు అంటుకున్న మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు అదుపులోకి రాక పోవడంతో ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడం జరిగింది. అప్పటికే దాదాపుగా అగ్నికి ఆహూతి అయ్యింది. 12 ట్రాక్టర్ల పశుగ్రాసము పశువుల కోసమని గడ్డివాములు వేయగా అంటుకునే బూడిద కావడం వల్ల ఒక లక్షా 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు చాకలి ఎర్రగుడి చిన్న మద్దిలేటి ఆవేదన వెళ్ళబుచ్చాడు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమంగా ఎర్రమట్టి తరలింపు

- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి - కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని భానుముక్కల గ్రామంలో వెలుగోడు రిజర్వాయర్ కొరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తెలుగు గంగ కిందిస్థాయి అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిం చడంలో అంతర్యం ఏమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శనివారం ఒక రోడ్డుకు అక్రమంగా మట్టిని తరలిస్తుండగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు నాయకులు కృష్ణ మోహన్ తెలుగు గంగ భూముల దగ్గరికి వెళ్లగా అప్పటికే జెసిబి, ట్రాక్టర్లు తీసుకొని పరారైన పరిస్థితి నెలకొంది. వారు అక్రమంగా మట్టిని తీసుకెళ్లిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ 1985లో తెలుగు గంగ నిర్మాణాన్ని చేపట్టారని, రిజర్వాయర్ నిర్మించేందుకు భానుముక్కల, కొత్త రామాపురం గ్రామ రైతులు నుండి దాదాపుగా 180 ఎకరాలు మట్టికి ప్రభుత్వం తక్కువ ధరకు కొనుగోలు చేసిందన్నారు. ఈ భవిష్యత్తులో రిజర్వాయరకు మట్టి అవసరమైతే మరమ్మతుల కొరకు మిగిలిన భూమిని ఉంచారన్నారు. ఈ భూమిలో కింది స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో కొంతమంది వ్యక్తులు మట్టిని అమ్ముకుంటున్నార న్నారని పేర్కొన్నారు. రైతులు ఆనాడు తక్కువ ధరకే అమ్మారు నేడు భానుముక్కల పొలిమేరకు సిద్దాపురం చెరువు ద్వారా సాగునీరు అందడంతో ఈ ప్రాంతమంతా పంటలు పండుతున్నా యన్నారు. ఆనాడు రైతులు భూములు ప్రభుత్వానికి ఇచ్చి జీవనోపాధి కోల్పోయారని, నేడు రైతులకు లక్షలు పెట్టిన ఆ భూమి వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులు పరిహారం చాలదని కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లారని, మరో ప్రక్క రిజర్వాయర్‌కి మరమ్మతుల కోసం ఉంచిన భూములలో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలించే వారిపై క్రిమినల్ కేసులు పెట్టించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మట్టి గుంతలను చూపిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

మద్దిలేటి స్వామి ఆలయానికి రూ. 3,38,102 ఆదాయం

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.3,38,102 ఆదాయం భక్తుల రూమ్ బాడుగలు, స్వామివారి ప్రసాదం, వివిధ సేవల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో పాండురంగారెడ్డి, స్వామివారి ఆలయ చైర్మన్ బి సీతారామ చంద్రుడు తెలిపారు. అలాగే స్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి డోన్‌కు చెందిన భక్తులు ఒక లక్ష, తెలంగాణ రాష్ట్రానికి చెందిన భక్తులు రూ.50 వేలు, కర్నూలు పట్టణానికి చెందిన రూ.25 వేలను స్వామివారికి విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.


విరాళం అందజేస్తున్న దాతలు

ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించండి : ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించాలని మహాశివరాత్రి సందర్భంగా భ్రమరాంబ అతిథి గృహం నందు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ని కార్మిక సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు శ్రీశైలం పరిధిలో సుండి పెంట, లింగాలు గట్టు, ప్రాంతం మొత్తం కలిసి జనాభా 32 వేల మంది జనాభా కలిగి ఉన్నారు. ఇక్కడ ప్రభుత్వ హాస్పిటల్ నందు సరైన వైద్యం అందక కర్నూలు, మార్కాపురం, గుంటూరు, హైదరాబాదు పేషంట్లను రెఫర్ చేస్తుంటా రన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. డాక్టర్లు, మందుల కొరత ఉండడం వలన అధిక శాతం ప్రజలు ప్రవేట్ హాస్పిటల్ మొగ్గుచూపుతున్నారన్నారు. సమగ్ర విచారణ జరిపించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కార్మిక ప్రజా సంఘాల నాయకులు కోరారు. చెంచు గిరిజనులు మెరుగైన వైద్యం, మినీ అంగన్వాడీ కేంద్రల ద్వారా పౌష్టిక ఆహరం అందించాలని అన్నారు. కలిసిన వారిలో సిపిఐ కార్యదర్శి పులి రాజు, ఓబులయ్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం, ఏవైఎఫ్ కార్యదర్శిబీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో టిడిపి నాయకులు

పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయిందని టిడిపి నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ మహేష్ నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఘోరంగా విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సీమల ప్రశాంత్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత కోఆర్డినేటర్ మల్లికార్జున, గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, సింగోటం శివుడు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులను దర్శించుకున్న పీఠాధిపతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని టి. లింగం దిన్నె గ్రామంలో అహోబిలం జ్వాలా నరసింహ స్వామి, ప్రహ్లాదవరద స్వామి పార్వేట ఉత్సవ పల్లకిని పీఠాధిపతి శనివారం దర్శించుకు న్నారు. ఆలయ నిర్వాహకులు పీఠాధిపతికి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.


పల్లకికి పూజలు చేస్తున్న దృశ్యం

చంద్రబాబు పర్యటన అడ్డగింత అప్రజాస్వామ్యం : టిడిపి

ప్రజాశక్తి - పాములపాడు

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుని కార్యక్రమాన్ని అడ్డుకోవడం అప్రజాస్వామ్యమని నందికొట్కూరు టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి అన్నారు. శనివారం వారు పాములపాడులో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబు నాయు డు నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకో వడం సిగ్గుచేటు అన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చట్టబద్ధంగా విధులు నిర్వహించాల న్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలు గుణపాఠం చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి బషీర్ అహ్మద్, టిడిపి నాయకులు గోవిందు, మండల తెలుగు యువత అధ్యక్షులు మధు, కృష్ణ, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, నాయకులు సత్యం రెడ్డి, పూసల కృష్ణ, రామకృష్ణ, కరీంబాషా, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు** : నారా చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవడం దారుణం అని టిడిపి నాయకులు మండిపడ్డా రు. చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి అధికార పార్టీ ప్రతినిధి చిన్న వెంకటస్వామి, లాయర్ జాకీర్ హుస్సేన్, ముర్తు జావలి, మద్దిలేటి,కళాకరు, గోవర్ధనగిరి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కాలినడకలో 58 వేలమంది భక్తులకు చికిత్స

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు కాలినడకన వచ్చే భక్తులకు సుమారు 58 వేల మంది భక్తులకు చికిత్స అందించడం జరిగిందని జిల్లా వైద్యాధికారి ఆర్ వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాలినడక భక్తులకు 263 మందికి ఇన్ని ఆసుపత్రిలో చేర్చుకొని చికిత్సలు అందించడం, 19 రోగులను పైస్థాయి ఆసుపత్రికి రిఫర్ చేయడం, 16 మందికి ఈసీజీ పరీక్షలు 532 మందికి చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించామన్నారు. బ్రాహ్మణ కొట్టుకూరు నుండి శ్రీశైలం దేవస్థానం వరకు కాలినడకన వచ్చే భక్తులకు 13 చోట్ల సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది ప్రథమ చికిత్స కేంద్రాలలో భక్తులకు చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. శ్రీశైల క్షేత్ర పరిధిలో 12 చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలు తాత్కాలిక అత్యవసర కేంద్రాలు మరి 30 పడగల ఆసుపత్రి మూడు షిఫ్టులుగా స్పెషలిస్ట్ డాక్టర్లతో చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర కేసులు సేవలు అందించడం కోసం ఎనిమిది 108 వాహనాలు అందుబాటులో ఉంచడం జరిగింద న్నారు. సంబంధించిన పరీక్షలు నిర్వహించిన అనంతరం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. 10 యూనిట్ల రక్తంను ఉపయోగించుకునేందుకు నిల్వ ఉంచడం జరిగిందన్నారు

జోరుగా క్రీడల పోటీలు

ఓంకారంలో ఎద్దుల బల ప్రదర్శన

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రంలో శనివారం 4 పండ్ల ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ఓంకార క్షేత్ర చైర్మన్ అన్నెం విశ్వనాథరెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఎద్దుల బలప్రదర్శన పోటీలను తిలకించేం దుకు జిల్లాలోని రైతు సోదరులు మండలంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రైతు పండుగ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మొదటి బహుమతి విజేతలకు రూ.30000, రెండు, మూడు, నాలుగు, ఐదు వరకు బహు మతులు ఇవ్వడం జరుగుతుందని ఎద్దుల బలప్రదర్శన పోటీ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టం పెద్ద రామసుబ్బారెడ్డి, దే రెడ్డి అయ్యప్ప రెడ్డి, పిట్టం నాగేంద్రారెడ్డి, లింగాల శేఖర్, జిసి పాలెం బలరాం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎద్దుల బండలాగుడు పోటీలు.. నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా పట్టణంలో ఎద్దుల బండలాగుడు పోటీలను కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యులు, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా ఈ పోటీల్లో మొదటి బహుమతిని కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ రూ.50,000 విరాళంగా ఇచ్చాడని నిర్వాహకులు తెలిపారు. రెండో బహుమతి రూ.40,000 వరుసగా రూ.30,000, రూ.20,000 బహుమతులు ఉన్నావని వారు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఎస్సై ఎన్వి రమణ, స్వామి దాసు రవికుమార్, బంగారు పెద్ద సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బంగారు చిన్న సుబ్బారెడ్డి, మాసమ్, సంజీవరెడ్డి, బంగారు చంద్రశేఖర్ రెడ్డి, గుర్రాల సుబ్బారెడ్డి, రైతు సంఘం బాబు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

పగిడ్యాల : పండుగలు, జాతర్ల సందర్భంగా గ్రామాలలో క్రీడా పోటిలు నిర్వహించడం అభినందనీయమని ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున, మాజి జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. శివరాత్రి పండుగాను పురస్కరించుకొని మండల కేంద్రం పగిడ్యాలలో యాదవ, కురువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా పురుషుల కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, వైసిపి నాయకులు పల్లే సత్యానార యణరెడ్డి, శెట్టి మాన్ మధుయాదవ్, మద్దిలేటిస్వాములు, శ్రీనివాసులు,జమ్మన్న గ్రామస్తులు పాల్గొన్నారు.


ఓంకారంలో ఎద్దుల బల ప్రదర్శన ప్రారంభిస్తున్న దృశ్యం


పోటీలను ప్రారంభిస్తున్న వేల్పుల ఆనంద్ కుమార్


పోటీలను ప్రారంభిస్తున్న పుల్యాల నాగిరెడ్డి,ఎస్ఐ నాగర్జున

చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి కోవెలకుంట్ల మండలం జోలదారాశి గ్రామానికి చెందిన సింగారెడ్డి సుదర్శన్ రెడ్డి విరాళాన్ని శనివారం అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రామానుజన్‌కు దాత రూ. 25 వేలు నగదును అందజేశారు

సమస్యలపై రాజీలేని పోరాటం : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపైన అధ్యయనం చేసి రాజీలేని పోరాటాలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో వినోద్ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్లో తీరని అన్యాయం చేశారని అన్నారు. గత రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 10 శాతం మాత్రమే కేటాయిం చారని, త్వరలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి నవీన్, నాయకులు అనిల్, శ్యామ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఇక్కట్లు

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచర్ల నగర పంచాయతీలో గల సంజీవ నగర్‌లో నీటి కోసం కాలనీవాసులు ఇక్కట్లు పడుతున్నారు. దాదాపు పది రోజులుగా తాగునీరు రావడంలేదని కాలనీవాసులు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పండగ పూటైనా కాలనీవాసులకు నీళ్ల లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులైన సరస్వతి, శివమ్మ, ఎర్రమల, తిరుపతి, లక్ష్మీదేవి, తది తరులు వాపోయారు. తక్షణమే నీటి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.


తాగునీటి కోసం బిందెలతో ఇబ్బందులు పడుతున్న మహిళలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

గుండు మల్లేశ్వర స్వామికి ఎమ్మెల్యే పూజలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని నాయునిపల్లె–పెట్నికోట గ్రామాల మధ్య వెలసిన గుండు మల్లేశ్వర స్వామికి మహా శివరాత్రి సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను వేద పండితులు సత్కరించారు. అనంతరం రాష్ట్ర స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బీవీ నాగార్జున రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, సత్య నారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, మొలక రాజారెడ్డి, జగన్, కలవటాల తిమ్మారెడ్డి, రామాంజనేయులు, గురువిరెడ్డి, జయ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



శివనామ స్మరణతో మార్మోగిన సంగమ తీరం

ప్రజాశక్తి - కొత్తపల్లి : నల్లమల్ల అభయారణ్యంలో వెలసిన శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగి భక్తులతో పుణ్యక్షేత్రాలు కిటకిట లాడాయి. శనివారం కొత్తపల్లి మండలంలోని సప్త నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వరాలయం శివపురం గ్రామ శివారులో ఉన్న కొలనుభారతి క్షేత్రంలో శివరాత్రి పర్వదినాన సుదూర ప్రాంతాల భక్తులచే ఆలయాలు కిటకిట లాడాయి. వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకున్నారు. సప్త నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రంలో ఉదయం నుంచి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో శివపురం గ్రామ శివారులో ఉన్న కొలనుభారతి క్షేత్రాన్ని దర్శించుకుని అక్కడే ఉన్న సప్త శివాలయాలను తిలకించారు. రాత్రి కుటుంబాల సమేతంగా సంగమేశ్వరం కొలనుభారతి క్షేత్రాల్లో జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు పలు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.